క్లుప్తంగా

సీఎం జగన్ దయతో ఉపాధ్యాయులు కాగలిగాం



ఎంపీపీ వాకా వెంకటరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మర్రిపూడి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంతో తాము ఉపాధ్యాయులం కాగలిగామని 1998 డీఎస్సీ ద్వారా ఇటీవల విధుల్లో చేరిన జి.నర్శింహారావు, వీవీఏ సాయి ప్రసాద్, జి.బ్రహ్మయ్య, సీహెచ్ రామారావు సంతోషం వ్యక్తం చేశారు. 24 ఏళ్ల నిరీక్షణకు సీఎం తెరదించారని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ స్థానిక ఎంఈఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ వాకా వెంకటరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 ఈవీ రంగయ్య, ఎంఈఓ-2 డీఆర్ ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, గురవయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరి, కందిలో తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి



కంది రైతులకు సూచనలిస్తున్న ఆత్మ పీడీ అన్నపూర్ణ

కొండపి(సింగరాయకొండ): వరి, కంది పంటల్లో తెగుళ్ల బెడద అధికంగా ఉందని, సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆత్మ పీడీ అన్నపూర్ణ రైతులకు సూచించారు. కొండపి మండలంలోని ఇలవర, చిన్న కండ్లగుంట గ్రామాల్లోని వరి, కంది పంటలను పరిశీలించారు. తెగుళ్ల నివారణకు అవసరమైన సూచనలిచ్చారు. పురుగు మందులు అవసరమైన మేరకే వాడాలని చెప్పారు. డీఆర్‌సీ ఏఓ శేషమ్మ, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిరప, బత్తాయిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మర్రిపూడి: మిరప, బత్తాయి తోటల్లో ఆకు ముడత, గజ్జి తెగుళ్లను నివారించాలని ఉద్యానశాఖాధికారి పి.సంధ్య తెలిపారు. మండలంలోని అంకేపల్లి, మర్రిపూడి గ్రామాల్లో సాగుచేసిన బత్తాయి, మిరప తోటలను ఆమె మంగళవారం పరిశీలించారు. రైతులు వినియోగించాల్సిన క్రిమిసంహారకాల గురించి వివరించారు. ఆమె వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

త్రోబాల్ జట్టుకు మర్లపాడు విద్యార్థిని ఎంపిక



రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన హేమలత

టంగుటూరు: రాష్ట్ర స్థాయి త్రోబాల్ జట్టుకు టంగుటూరు మండలం మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత విద్యార్థిని కేవీ హేమలత అండర్ -14 విభాగంలో రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైంది. ఆమెను హెచ్‌ఎం వి.ఆదినారాయణ, పీఈటీ పి.కౌసల్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

వాలీబాల్ పోటీల్లో పచ్చవ విద్యార్థిని సత్తా

జరుగుమల్లి: కడపలో ఇటీవల నిర్వహించిన 67వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పచ్చవ జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని దేపూరి పూజిత ప్రతిభ చాటిందని హెచ్‌ఎం ఆళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. అండరు-17 బాలికల టీంలో ఉన్న పూజిత మూడో స్థానం సాధించినట్లు చెప్పారు. ఆమెను హెచ్‌ఎంతోపాటు పీఈటీ పాలేటి రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

భూముల రీసర్వేకు సహకరించాలి

మర్రిపూడి: మండలంలో రెవెన్యూ భూముల రీసర్వే చేసేందుకు రైతులు సహకరించాలని తహసీల్దార్ ఎం.హరిబాబు కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం వీఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 4 గ్రామాల్లో భూములను రీసర్వే చేశామని, ప్రస్తుతం గోసుకొండ అగ్రహారంలో భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ క్రాప్ నమోదే సక్రమంగా చేయాలని వీఆర్వోలను ఆదేశించారు. స్పందన అర్జీలను పరిష్కరించాలని చెప్పారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం



హాజీపురంలో మందులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుర్రా



ఎం.నిడమానూరులో రోగులకు మందులు పంపిణీ అశోక్‌బాబు



గన్నవరంలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ



వెంగాళయపల్లి వైద్యశిబిరంలో పాల్గొన్న ప్రజలు



ఉప్పలదిన్నెలో మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

హనుమంతునిపాడు: ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని హాజీపురం సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సర్పంచ్ యర్రంరెడ్డి సుబ్బులు, ఉప సర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్ని కౌంటర్లలో వైద్య పరీక్షలు జరుగుతున్నాయని డాక్టర్ ప్రతాపురెడ్డిని అడిగారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, గ్రామ కన్వీనర్లు, ఏరువ వెంకటరెడ్డి, చిట్యాల నాగార్జున్‌రెడ్డి వైద్యులు ప్రతాపురెడ్డి, సందీప్, మురళి, తులసీ గొకుల, డాక్టర్ బాలక్రిష్టన్, తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఎంపీడీఓ కె.లలిత, ఏఓ క్రిష్టారావు, సర్పంచ్ యర్రం రెడ్డి సుబ్బులు, తిరుపతరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్య రక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే, ఎస్టీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్‌బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని ఏరువారిపల్లిలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బుర్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ బృహత్తరమైన కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, రంగ నాయకుల రెడ్డి, మేడం రమణారెడ్డి, సర్పంచ్‌లు గోవిందరెడ్డి, ఇండ్లా రాయుడు, వీరంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మేడం కృష్టారెడ్డి, రొండా ఆదినారాయణరెడ్డి, యోగయ్య, జగన్‌రెడ్డి, కొండారెడ్డి, ఆంధ్రియ, గొట్టం రాములు, వీరంరెడ్డి సురేష్‌రెడ్డి పాల్గొన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ దాదా షరీఫ్, రేష్మా, డాక్టర్ చేతన్, డాక్టర్ ఆయేషాలు 525 మందికి వైద్య సేవలందించారు. 130 మందికి కంటి పరీక్షలు చేశారు. ఏరువారిపల్లిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మంగళవారం సందర్శించారు. మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వెలిగండ్ల: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. మండలంలోని గన్నవరం గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంఈఓ దాసుప్రసాద్, డాక్టర్స్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పామూరు: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని ఎంపీపీ గంగసాని లక్ష్మి, తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్‌లు హరిబాబు, రవళిప్రియాంక, కవిత, ప్రసన్నకుమార్‌లు 536 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన, అనంతరం సీమంతాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, కోఆప్షన్ నాయబ్‌రసూల్, పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, సర్పంచ్ రాగమ్మ, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, వి.బ్రహ్మానంద రెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): ప్రతి ఇంటా సంపూర్ణ ఆరోగ్యమే జగనన్న సంపూర్ణ ఆరోగ్య లక్ష్యమని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్ రామచంద్రరావు అన్నారు. మండలంలోని చెన్నపునాయునిపల్లి ఎంపీయూపీస్కూల్‌లో మంగళవారం జగనన్న సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ హోమద్యుతి, మహేష్, శ్రీరమ్యలు 415 మందికి పరీక్షలు నిర్వహించగా జెడ్పీటీసీ, తహసీల్దార్, ఎంపీడీఓలు రోగులకు మందులు పంపిణీచేశారు. పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, చెన్నపునాయునిపల్లె సర్పంచ్ యనమల పెదసుబ్బయ్య, వట్లబైలు సర్పంచ్ దుద్దేల వెంగళరావు, మండల జేసీఎస్ కన్వీనర్ బి.తిరుపతిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు యం.అటేలయ్య, సింగిల్‌విండో చైర్మన్ పి.సుబ్బరామయ్య, మానవహక్కులసంఘం అధ్యక్షుడు డాక్టర్ గౌస్, ఎంఎల్‌హెచ్‌పీ కుర్రా శశివర్ధిని, మాజీ సర్పంచ్ అద్దంకి రామయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.దేవకృపావరం పాల్గొన్నారు.

పీసీపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అత్యాల జపన్య కోరారు. మండల పరిధిలోని వెంగళాయపల్లిలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ పేదలకు ఆరోగ్యం భారం కాకూడదనే ధ్యేయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివాసుల రెడ్డి, ఈఓఆర్‌డీ మల్లేశ్వరి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, ఓకేరెడ్డి, సచివాలయల కన్వీనర్ సుదర్శనం, సీనియర్ నాయకులు ఏరువ నరసింహం పాల్గొన్నారు.

టంగుటూరు: పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. టంగుటూరు మండలం ఎం.నిడమానూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి మంగళవారం పాల్గొని మందులు పంపిణీ చేశారు. వైద్యులు 527 మందిని పరీక్షించారు.

పౌష్టికాహార స్టాల్‌ను అశోక్‌బాబు సందర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి నారదమణి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, సర్పంచి పిడుగురాళ్ల వెంకటశేషమ్మ, వాకా బాలకృష్ణారెడ్డి, వైద్యులు ప్రసాద్‌బాబు, దివ్యశ్రీ , బాలాజీఅశోక్, విజయేంద్ర, సుక్రియ, సీహెచ్‌ఓ మాతయ్య, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి గ్రామ సచివాలయం-1 పరిధిలో జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన వైద్య శిబిరంలో వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏఎన్ఎం బి.సుజాత ఆర్థిక సహకారంతో గర్భిణులకు ప్రోటినెక్స్ డబ్బాలు, హ్యాపీ కిడ్స్ ఉన్నత పాఠశాల అందించిన బిస్కెట్లు, పండ్లను రోగులకు వరికూటి చేతులమీదుగా అందజేశారు. సింగరాయకొండ మెడికల్ క్యాంపులో ఒంగోలు సబ్‌రిజిస్ట్రార్ ప్రాణాలు కాపాడారని, వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంప్‌ను సీడీఎస్‌సీడీ మోడల్ అధికారి డాక్టర్ భగీరథి పరిశీలించారు. 546 మందిని వైద్య పరీక్షించి 8 మందిని శుక్లాల ఆపరేషన్‌కు రిఫర్ చేసినట్లు డాక్టర్ అనూష వివరించారు. ఎంపిడిఓ రమణమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగం, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, వైస్ ఎంపీపీ ఆర్.కోటరాజు, శేఖర్‌రెడ్డి, నర్రాల చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: స్థానిక గ్రామ సచివాలయం-4 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీడీఓ షేక్ జమీఉల్లా పర్యవేక్షించారు. డాక్టర్ చైతన్యకృష్ణ, డాక్టర్ ఉజ్వల, కార్డియాలజిస్టు డాక్టర్ వెంకట్రావు 765 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసినట్లు డాక్టర్ వంశీధర్ తెలిపారు. వైస్ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండలంలోని నర్శింగోలులో వైద్య శిబిరాన్ని వరికూటి అశోక్‌బాబు పరిశీలించారు. డాక్టర్లు కె. శ్రీధర్‌రెడ్డి, పి.అనూషా, వెంకటేశ్వరనాయక్, గంగా శిరీష, పి.వెంకటేశ్వర్లు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఐసీడీఎస్ సూపరువైజర్ విజయరూత్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. ఎంపీడీఓ కె.జలజాక్షి, డీటీ అరుణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బత్తిన మనోహర్, నాయకులు పాటిబండ్ల నాగేశ్వరరావు, ఎంపీటీసీ పాటిబండ్ల భవాని, సర్పంచి ఏజెర్ల ఇక్కయ్య, చెన్నారెడ్డి మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



పామూరులో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్, ఎంపీడీఓ



ఎం.నిడమానూరులో వైద్య సేవలను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి

పొన్నలూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుతున్నాయని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని ఉప్పలదిన్నె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు సర్పంచ్ మన్నెం పద్మ, ఎంపీడీఓ కల్పన, పీహెచ్‌సీ డాక్టర్లు కీర్తి, కల్పన, కృష్ణచైతన్య, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మన్నెం చినవెంకటేశ్వర్లు, మన్నెం రవణయ్య, దాసరి రవి పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీలకు ఇమ్మడిచెరువు విద్యార్థులు



క్రీడాకారులతో ఉపాధ్యాయ బృందం

వెలిగండ్ల: రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఇమ్మడిచెరువు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 8 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీనివాసరావు, పీడీ ఎం మల్లికార్జున తెలిపారు. పేర్నమిట్ట జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా స్థాయి త్రోబాల్ ఎంపికలో ఇమ్మడిచెరువు జెడ్పీ హైస్కూల్‌కి చెందిన 8 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్-14 బాలుర విభాగంలో తగరం టైటాన్, ముక్కు ప్రసాద్‌రెడ్డి. అండర్-17 బాలుర విభాగంలో గోనా లారావెన్లీ, రాచకొండ మనోహర్, పరిశపోగు చందు, తగరం సంజయ్ బాబు, తోకల వెంకటరమణ, అండర్ -17 బాలికల విభాగంలో పోలిబోయిన అల్లూరమ్మ ఎంపికయ్యారు. వీరిని మంగళవారం ఇమ్మడిచెరువు జెడ్పీహైస్కూల్‌లో హెచ్‌ఎం ఎం శ్రీనివాసరావు, పీడీ ఎం మల్లికార్జున, పీఈటీ కె.అప్పారావు అభినందించారు.

మట్టి కలశాలు ఢిల్లీకి పంపిస్తాం



సింగరాయకొండ ఎంపీడీఓ కార్యాలయం వద్ద మట్టి కలశాల ప్రదర్శన

సింగరాయకొండ: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నా మట్టి-నా దేశం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సేకరించిన మట్టిని కలశాల్లో భద్రపరిచామని, ఈ కలశాలను ఢిల్లీకి పంపనున్నట్లు ఎంపీడీఓ షేక్ జమీఉల్లా తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మట్టితో నింపిన కలశాలను ప్రదర్శించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడమే కార్యక్రమ ముఖ్యోద్దేశమన్నారు. వీటిని జిల్లా కేంద్రానికి చేరుస్తామని, తరువాత ప్రతి మండలం నుంచి ముగ్గురు సభ్యులు రైలులో ఢిల్లీకి తీసుకెళ్తారన్నారు. వైస్ ఎంపీపీ సామంతల రవికుమార్‌రెడ్డి, ఏపీఓ సీహెచ్‌వీ సుధాకరరావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో ఆరోగ్య సర్వే జరగాలి



వార్డుల్లో ఆరోగ్య సర్వేను పరిశీలిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: పట్టణంలోని ప్రతి ఇంట్లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే జరగాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని శివ నగర్ కాలనీలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష సర్వేను చైర్మన్ అబ్దుల్ గఫార్, జేసీఎస్ పట్టణ కన్వీనర్, కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు అబ్రహం లింకన్‌లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వేలో ప్రతి కుటుంబం నమోదు కావాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్య సమస్యల వివరాలను నమోదు చేయాలన్నారు. ఏఎన్ఎం షకీలా, ఆశా కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య- పరిష్కారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం పర్యటించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్థానికులు పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు యాదవ్, కోఆప్షన్ సభ్యుడు జీ అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం బాగుండాలి

కనిగిరి రూరల్: ప్రతి వ్యక్తి మానసిక ఆరోగ్యం బాగుంటేనే జీవితంలో ఉత్సాహంగా, సంతోషంగా ఉంటారని మున్సిపల్ చైర్మన్, న్యాయవాది ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర కళాశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య, ప్రిన్సిపాళ్లు రమణారెడ్డి, ఎస్‌కే ఖాశింపీరా, మంద్రు రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పుడమితల్లి రుణం తీర్చుకుందాం

పామూరు: త్యాగధనుల విజయగాథలను మననం చేసుకుని పుడమితల్లి రుణం తీర్చుకుందామని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం నాభూమి నాదేశం, అమృత్ కలశయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి కలశంతో ర్యాలీ నిర్వహించారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఎంఈఓ గరికపాటి కరుణకుమారి, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, సర్పంచ్ రాగమ్మ, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, జే.గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమ వెలుగులు

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



కిచ్చంపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గడప గడపలో సంక్షేమ వెలుగులు విరజిమ్మాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయ పరిధిలోని కిచ్చంపల్లి, మారెళ్లవారిపల్లి, వెంగపల్లి, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లు అందజేశారు. పార్టీలకతీతంగా పథకాలన్నీ అర్హులకు అందాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతానికి పైగా అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. టీడీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. చంద్రబాబు అధికారం కోసం పన్నుతున్న కుయుక్తులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఈ సారి ఎన్నికలతో టీడీపీ భూ స్థాపితం అవుతుందన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైఎస్ ఎంపీపీలు కొదమల బెంజి, రుద్రపాటి శోభ, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, సర్పంచ్ సంఘ మండల అధ్యక్షుడు సాని కొమ్ము మధుసూదన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ మద్ది తిరుపతయ్య, పంచాయతీ కన్వీనర్ కస్తాల బాలాజీ, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, గ్రామ కన్వీనర్ కస్తాల బాలాజి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేశపోగు గురుప్రసాదు ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి పంచాయతీలో మెజార్టీ రావాలి

కనిగిరి రూరల్: రానున్న ఎన్నికల్లో ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామంలో, ప్రతి బూత్‌లో వైఎస్సార్ సీపీకి మెజార్టీ రావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో పామూరు మండలం దూబగుంట్ల, కంబాలదిన్నె, బొట్ల గూడూరు పంచాయతిల ప్రజా ప్రతినిధులు, నాయకులతో సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహ సారథులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫ్యానుగుర్తుకు ఓటు వేసేలా చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.

13న కనిగిరిలో మెగా జాబ్‌మేళా

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడప్ సంయుక్తంగా ఈనెల 13న కనిగిరిలోని జీసీ అండ్ వైపీఎన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో మెగా జాబ్‌మేళా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ కనిగిరి ప్రాంత నిరుద్యోగ, యువతకు జాబ్‌మేళా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం మాట్లాడుతూ ఈనెల 13న శుక్రవారం స్థానిక జీసీ అండ్ వైపీఎన్ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి జాబ్‌మేళా ప్రారంభమవుతుందన్నారు. 12 రకాల కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటారని చెప్పారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, ఏదైనా పీజీ చేసిన వారంతా జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. 18 ఏళ్లు నిండి, 35 ఏళ్ల లోపు ఉండాలన్నారు. పూర్తి వివరాలకు 9988853335, 8008986256 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, ఎంఎస్ఎం కళాశాలల అధినేత ఏలూరి సుబ్బారావు, ప్రతినిధులు బి.శ్రీనివాస్, గౌస్‌బాషా, ఆర్ బెనర్జీ, ఇండ్లా రాయుడు, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఏఓ శ్రీనివాసరావు

పీసీపల్లి: రైతులు సాగు చేసిన పంటలన్నింటినీ ఈ క్రాప్‌తో రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని డీఏఓ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్‌బీకేలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ఈక్రాప్‌తో పాటు ఈ కేవైసీ కూడా తప్పక చేయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏఓ పుల్లయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.